468) బౌళి

ప॥ మరిగితి నేమి సేతు మగిడి నే నెందు వోదు । సరుస దైవమ నీకే శరణుచొచ్చేను ॥

చ॥ తల్లి గోపించి మొత్తిన దనయుడు తల్లికొంగే । యెల్లగా బట్టి పెనగి యేడిచినట్లు ।
వెల్లవిరై హరి నీవు విషయాల జిక్కించితే । ఇల్లిదే నిన్ను దలచి ఇటు దూరే నేను ॥

చ॥ కన్న తండ్రి బాలుని జంకబెట్టి దించితేను । కొన్నేసి విలుచు ముద్దుగునిసినట్లు ।
వున్నతి నాలోనుండి వూరకే మాయనాపై । బన్నితే నిన్నే సొలసి పగటులాడేను ॥

చ॥ దైవము దాతవు నీవే తల్లివి దండ్రివి నీవే । భావించి చేపట్టితే నీ బంట నే నింతే ।
శ్రీవేంకటేశ నీవు చేకొని రక్షించగాను । జీవుడనయిననేను చెలగి మొక్కేను ॥